క్లుప్తంగా

విద్యుత్ మీటర్ల తనిఖీ



రుద్రూర్: మండల కేంద్రంలో ట్రాన్స్‌కో బృందం మంగళవారం పర్యటించి విద్యుత్ మీటర్లను తనిఖీ చేసింది. 50బృందాలు ఏర్పడి మండల కేంద్రంలో ఇంటింటికీ వెళ్లి విద్యుత్ మీటర్‌కు సీల్ వేసి ఉందా.. మీటర్ రీడింగ్ ఎలా ఉందని పరిశీలించారు. విద్యుత్ బకాయిలు ఏమేరకు ఉన్నాయి అనే విషయాలను తెలుసుకున్నారు. విద్యుత్ బిల్లు ఆన్‌లైన్‌లో చెల్లింపులపై అవగాహన కల్పించారు. సీల్ లేని మీటర్లకు సీల్ వేశారు.

సత్ప్రవర్తనపై అవగాహన



నవీపేట: మండలకేంద్రంలో మంగళవారం పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లకు ఎస్సై రాజారెడ్డి సత్ప్రవర్తనపై అవగాహన కల్పించారు. ప్రవర్తనలో మార్పు వస్తే ఉన్నతాధికారులతో చర్చించి రౌడీషీట్ క్లోజ్ చేస్తామని సూచించారు. ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకుంటే మరిన్ని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



బాల్కొండ: ముప్కాల్ మండల కేంద్రంలో మంగళవారం పలు గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎంపీపీ సామ పద్మ, జెడ్పీటీసీ బద్దం నర్సవ్వ పంపిణీ చేశారు. తహసీల్దార్ విక్రమ్, సర్పంచ్ కొమ్ముల శ్రీనివాస్, ఎంపీటీసీ పద్మ, టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, సామ వెంకట్‌రెడ్డి, బద్దం నర్సారెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సోషల్ ఆడిట్‌పై శిక్షణ



బాల్కొండ: మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మండల పరిధిలో చేపట్టిన ఉపాధి హామీపనులపై నిర్వహించే సోషల్ ఆడిట్‌పై సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఆర్పీ సుధాకర్ మాట్లాడుతూ.. చేపట్టిన పనుల్లో కొలతలు ఎలా తీసుకోవాలి అనే దానిపై వీఎస్ఏలకు వివరించారు. మేట్ల సహాయం ఎలా పొందాలో సూచించారు. కార్యక్రమంలో డీఆర్పీలు, వీఎస్ఏలు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయాలి



నందిపేట్ (ఆర్మూర్): రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజలకు చేరవేయాలని బీఆర్ఎస్ యువజన విభాగం జిల్లా నాయకులు అభిలాష్ అన్నారు. డొంకేశ్వర్ మండలంలోని నికల్పూరు గ్రామంలో మంగళవారం బీఆర్ఎస్ మండల యువజన కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ విభాగం అధ్యక్షుడిగా సాయిని ఏకగ్రీవంగా నియమించి, నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల నాయకులు ప్రశాంత్, సర్పంచ్ సంతోష్ రెడ్డి పురుషోత్తం సాయిరెడ్డి, సాగర్, సురేష్, ప్రసాద్, దిలీప్ పాల్గొన్నారు.

క్యాలెండర్ల ఆవిష్కరణ



వేల్పూర్: మండలకేంద్రంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంగళవారం పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఆర్అండ్‌బీ, గృహనిర్మాణశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ఆవిష్కరించారు. పీఆర్‌టీయు నాయకులు తదితరులు ఉన్నారు.

కమ్మర్‌పల్లి మండలకేంద్రంలో..

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో మంగళవారం పీఆర్టీయూ క్యాలెండర్‌ను ఎంఈఓ ఆంద్రయ్య, చౌట్‌పల్లి హెచ్ఎం గంగాధర్ ఆవిష్కరించారు. పీఆర్‌టీయూ మండల ప్రతినిధులు పాల్గొన్నారు.

రెంజల్ మండల కేంద్రంలో..

రెంజల్(బోధన్): మండలకేంద్రంలో పీఆర్టీయూ క్యాలెండర్లను ఎంపీపీ లోలపు రజని, జెడ్పీటీసీ, ఎంపీడీవో శంకర్, ఎంఈవో గణేశ్ రావ్ ఆవిష్కరించారు. పీఆర్టీయూ ప్రతినిధులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలేకు ఘన నివాళి

సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సావిత్రిబాయి పూలేకు విద్యార్థి సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు ఘన నివాళులు అర్పించారు. మంగళవారం పూలే జయంతి సందర్భంగా నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లోని అన్ని మండలాలు, గ్రామాల్లో జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా సావిత్రి బాయి పూలే విగ్రహం, చిత్రపటానికి వారు పూలమాలలు వేసి, ఆమె సేవలను కొనియాడారు. – తెయూ(డిచ్‌పల్లి)/సిరికొండ/ఇందల్వాయి/నిజామాబాద్‌నాగారం/నిజామాబాద్‌అర్బన్/నిజామాబాద్ సిటీ



తెయూలో సావిత్రిబాయి పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న విద్యార్థిసంఘు నాయకులు




నగరంలో పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న మేయర్ నీతూకిరణ్.. బీజేపీ ఆధ్వర్యంలో..



బీసీ సంఘం ఆధ్వర్యంలో..



భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో..




నల్లవెల్లిలో ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు.. తూంపల్లిలో..

సమాజంలో అసమానతలు పోవాలి

నిజామాబాద్‌అర్బన్: సమాజంలో అసమానతలు పోవాలని, మనుధర్మ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ అన్నారు. నగరంలోని కోటగల్లి బాలికల కళాశాలలో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ.. స్త్రీలందరికీ విద్య అందాలని, ఉపాధి అవకాశాల కోసం, కుల వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడాలని అన్నారు. జనవరి 3న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. నాయకులు మనోజ్, సునీల్, విజయ్, గౌరవ్, మనీషా, కోమలి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీడీఎస్‌యూ నేత రాజేశ్వర్

సరస్వతీమాతపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు

నిజామాబాద్ సిటీ: సరస్వతీమాతపై రేంజర్ల రాజేష్ చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదని బ్రాహ్మణ సంక్షేమ సేవా సంఘం సభ్యులు పేర్కొన్నారు. నగరంలోని గణేష్‌నగర్‌లో మంగళవారం సంఘ సభ్యులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందూరు శాఖ అధ్యక్షుడు కంజర్కర్ భూపతిరావు మాట్లాడుతూ.. చదువుల తల్లి సరస్వతి కాదని అన్నవాడు మూర్ఖుడని, అటువంటి మూర్ఖులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బ్రాహ్మణసంఘం సభ్యులు కిరణ్ దేశ్‌ముఖ్, లక్ష్మి నారాయణ భరద్వాజ్, రమేష్ కులకర్ణి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చిల్లర రాజకీయాలు మానుకోవాలి

డిచ్‌పల్లి: బీజేపీ నాయకుడు కులాచారి దినేష్‌కుమార్ చిల్లర రాజకీయాలు మానుకోవాలని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. డిచ్‌పల్లి తహసీల్ కార్యాలయం వద్ద మంగళవారం మండలంలోని దూస్‌గాం గ్రామస్తులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. గ్రామానికి చెందిన మంద చిన్నసాయరెడ్డి జయలక్ష్మీ దంపతులపై తహసీల్దార్ శ్రీనివాసరావుకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు సతీష్‌రెడ్డి మాట్లాడుతూ.. సాయరెడ్డి కుటుంబం ఆర్థికంగా బాగుండటంతో కల్యాణలక్ష్మి చెక్కును నిలిపివేశారని తెలిపారు. సాయరెడ్డి బీజేపీ కార్యకర్త కావడంతోనే కల్యాణలక్ష్మి చెక్కు ఇవ్వలేదని బీజేపీ నాయకుడు దినేష్‌కుమార్, ఎంపీపీ గద్దె భూమన్న, సర్పంచ్ శివారెడ్డి అసత్య ప్రచారం చేయడం తగదన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌పై అసత్య ఆరోపణలను చేయడం బీజేపీ నాయకులు మానుకోవాలన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దూస్‌గాం గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు

నిబంధనలు పాటించని కళాశాలపై చర్యలు తీసుకోవాలి



ఖలీల్‌వాడి: నిబంధనలు పాటించని మయూర్ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్, టీవీయూవీ, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం వారు జిల్లా అగ్ని మాపకశాఖ అధికారి మురళి మనోహర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతూ.. కళాశాలలో విద్యార్థులకు సరైన సదుపాయాలు కల్పించడం లేదన్నారు. కళాశాలలో ప్రమాదం సంభవిస్తే ఫైర్‌సేఫ్టీ పరికరాలు అందుబాటులో లేవన్నారు. విద్యార్థి సంఘాల నాయకులు జైత్రాం రాథోడ్, రమావత్ లాల్‌సింగ్, రఘురాం, సందీప్, సుభోద్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించండి!



కాలినడకన సిర్నాపల్లి వెళుతున్న విద్యార్థులు

ఇందల్వాయి: మండలంలోని నల్లవెల్లి గ్రామంలోగల ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సిర్నాపల్లి గ్రామానికి చెందిన సుమారు 30మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. వీరికి సాయంత్రం బస్సు సౌకర్యం లేక 4కిలోమీటర్లు నడుస్తూ స్వగ్రామానికి వెళ్లాల్సి వస్తోంది. విద్యార్థుల అవస్థలను దృష్టిలో ఉంచుకొని సాయంత్రం పాఠశాల సమయానికి బస్సు సౌకర్యం కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఆర్థికసాయం అందజేత



నిజామాబాద్ సిటీ: బోర్గాం(పీ) భీమ్‌రావు నగర్ కాలనీలో ఆర్‌వో ప్లాంట్, మరుగుదొడ్ల నిర్మాణాలకు మంగళవారం రోటరీ సభ్యుడు, న్యాయవాది కావేటి శ్రీనివాస్ ఆర్థికసాయం అందజేశారు. శ్రీనివాస్ కుమారుడు వినోద్, రోటరీ క్లబ్ సభ్యులు ఉన్నారు.

సంక్షిప్తం

క్యాలెండర్ల ఆవిష్కరణ



ధర్పల్లి: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పీఆర్టీయూ నూతన సంవత్సర క్యాలెండర్లను ఎంపీపీ సారిక హనుమంత్‌రెడ్డి ఆవిష్కరించారు. పీఆర్టీయూ మండల అధ్యక్షుడు వెంకట్ రాజారెడ్డి, మండల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆరోగ్య చైతన్య వేదిక ఆధ్వర్యంలో..



నిజామాబాద్‌నాగారం: నగరంలో మంగళవారం ఆరోగ్య చైతన్య వేదిక స్వచ్ఛంద సేవ సంస్థ క్యాలెండర్‌ను డీఎంహెచ్‌వో సుదర్శనం ఆవిష్కరించారు. వేదిక ప్రతినిధులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సీపీని కలిసిన దళిత సంఘాల నేతలు



ఖలీల్‌వాడి: నగరంలో మంగళవారం సీపీ నాగరాజును దళిత సంఘాల నేతలు కలిసి న్యూఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. డీసీసీబీ డైరెక్టర్ గోర్కంటి లింగన్న, ఆల్ మాల స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అంగరి ప్రదీప్, జిల్లా మాల మహానాడు అధ్యక్షులు చిట్టెటి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఫిజియోథెరపీ శిబిరం



సిరికొండ: మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో మంగళవారం దివ్యాంగులకు ఉచిత ఫిజియోథెరపీ శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యుడు గోపాల్ దివ్యాంగ చిన్నారులకు ఫిజియోథెరపీ చికిత్స చేయించారు. సర్పంచ్ రాజారెడ్డి, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం..

రేపు తూంపల్లిలో వైద్య శిబిరం

సిరికొండ: మండలంలోని తూంపల్లిలో గురువారం హెల్పింగ్ హర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఫౌండేషన్ సభ్యులు మంగళవారం తెలిపారు. శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు మండల ప్రజలను కోరారు. శిబిరానికి ముఖ్య అతిథిగా రావాలని ధర్పల్లి సీఐ సైదాను, ఎస్సై నర్సింలును వారు ఆహ్వానించారు.

మంత్రి ప్రశాంత్‌రెడ్డిని కలిసిన టీఎన్జీవో నాయకులు



సుభాష్‌నగర్: రాష్ట్ర రోడ్డు, భవనాలశాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిని మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో టీఎన్‌జీవోస్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా చైర్మన్, టీఎన్‌జీవోస్ జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్, జిల్లా కార్యదర్శి సంగం అమృత్‌కుమార్, నాయకులు నారాయణరెడ్డి, శేఖర్, శ్రీనివాస్ ఉన్నారు.



రోడ్డుకిరువైపులా మొక్కలను పెంచాలి

ఇందల్వాయి: జిల్లాలోని జాతీయ రహదారులతో పాటు ఇతర రహదారులకు ఇరువైపులా మొక్కలను పెంచాలని కలెక్టర్ నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. చంద్రాయన్‌పల్లి గ్రామం నుంచి డిచ్‌పల్లి వరకు 44వ నంబరు జాతీయ రహదారి వెంట మొక్కల పెంపకాన్ని కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను నాటాలని, క్రమం తప్పకుండా మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎఫ్‌డీవో రాంకిషన్, ఎఫ్ఆర్‌వో హిమచందన, జాతీయ రహదారుల సంస్థ అధికారి గౌరినాయుడు, మండల పరిషత్ అధికారులు తదితరులు ఉన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

బయో మైనింగ్ పనుల పరిశీలన

నిజామాబాద్ సిటీ: నాగారంలోని డంపింగ్ యార్డులో మంగళవారం చెత్తను బయో మైనింగ్ విధానం ద్వారా శుద్ధి చేసే పనులను మేయర్ నీతూ కిరణ్ పరిశీలించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. బయోమైనింగ్ ద్వారా ఖాళీ అవుతున్న డంపింగ్ యార్డులో అందమైన మొక్కలు, మంచి ఆక్సిజన్ ఇచ్చే చెట్లు పెంచాలని అధికారులను ఆదేశించారు. చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దటానికి అర్బన్ ఎమ్మెల్యే, తాము ఎంతో కృషి చేస్తున్నామని, అందుకు ప్రజలు సహకారం అందించాలన్నారు. అలాగే చెత్తను డంపింగ్‌యార్డుకు తీసుకువచ్చిన వాహనాలను పరిశీలించారు. కార్యక్రమంలో డంపింగ్‌యార్డు ఇన్‌చార్జి సల్మాన్ రాజ్, ఏఈ శంకర్, బయోమైనింగ్ ఇన్‌చార్జి వేణుమాధవ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



డంపింగ్‌యార్డ్‌ను పరిశీలిస్తున్న మేయర్

అలరించిన టీఎల్ఎం మేళా




నగరంలో బోధనోపకరణాల ప్రదర్శనను పరిశీలిస్తున్న మేయర్ నీతూకిరణ్.. మాట్లాడుతున్న మేయర్..

నిజామాబాద్ సిటీ/నిజామాబాద్ అర్బన్: నగరంలోని శంకర్ భవన్ పాఠశాలలో మంగళవారం నిర్వహించిన మండల స్థాయి టీఎల్ఎం మేళా అలరించింది. మేళాలో ఉపాధ్యాయులు, విద్యార్థులకు బోధించే విభిన్న పద్ధతుల రూపంలో ఏర్పాటు చేసిన బోధనోపకరణాలను మేయర్ నీతూ కిరణ్ పరిశీలించారు. అలాగే నగరంలోని దుబ్బ ప్రభుత్వ పాఠశాలలోనూ టీఎల్ఎం మేళా నిర్వహించారు. ఉత్తమ టీఎల్ఎంగా ఎంపికైన వారికి ప్రశంసాపత్రాలు అందజేశారు. నోడల్ అధికారి గంగయ్య, ఎంఈవో రామారావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ విద్య దేశానికి అవసరం



నిజామాబాద్‌అర్బన్: సమాజంలో స్త్రీల విద్య దేశానికి ఎంతో అవసరమని సామాజిక సామరస్యత వేదిక జిల్లా గౌరవ అధ్యక్షుడు ఇప్పకాయల హరిదాసు అన్నారు. నగరంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో మంగళవారం సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వేదిక జిల్లా కన్వీనర్ సోమదేవేందర్, సుజన్‌కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, దత్తు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల అందజేత



నిజామాబాద్‌నాగారం: నగరంలోని బడా రాం మందిర్ పాఠశాలలో మంగళవారం లయన్స్‌క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. క్లబ్ ప్రాజెక్టు చైర్‌పర్సన్ వివేశ్‌పర్మార్, ప్రధాన కార్యదర్శి ధర్మేంద్రపాటిల్, క్లబ్ సభ్యులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	55,600	వెండి (కిలో)	69,000
22 క్యారెట్స్	51,245		

– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	10	క్యాప్సికం	30	50
బెండకాయ	50	70	గాజరుగడ్డ	25	30
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	35	50
బీర్నిసుకాయ	30	50	దోసకాయ	15	30
కాకరకాయ	20	40	ఆలుగడ్డ	20	40
వంకాయ	10	20	గోబిగడ్డ	10	20
పాలకూర	20	40	గోబిపువ్వు	15	30
మెంతికూర	30	50	బీట్‌రూట్	20	40
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	20	40
పుదీనా	40	60			

– ఇందూరు

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	700

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)
స్క్రీన్-1-ధమాకా (తెలుగు)-10.50, 01.35, 4.35, 7.25, 10.15
స్క్రీన్-2-అవతార-(తెలుగు)3డీ-12.30,7.15 10.40
స్క్రీన్-3- అవతార్-(తెలుగు) (3డీ)- 3.50
పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1-కృషి -(తెలుగు) -9.50,4.20,10.50
ధమాకా -(తెలుగు)-1.20,7.50
స్క్రీన్-2-అవతార్(3డీ)-(తెలుగు)-10.10 2.10,6.10,10.10
స్క్రీన్-3- 18 పేజీలు-(తెలుగు)-11.15,2.15 10.40 - కొరమీను-(తెలుగు) -5.30
డ్రైవర్ జమున-(తెలుగు)-8.15
స్క్రీన్-4-టాప్ గేర్-(తెలుగు)-10.50,7.35
లక్కీ లక్ష్మన్-(తెలుగు) 1.35
సర్కార్(హిందీ)-4.30
రాజయోగం -(తెలుగు)-10.20

దేవి	ధమాకా
నటరాజ్	టాప్ గేర్
లలితామహల్	కృషి
శ్రీదేవి	నువ్వే నా ప్రాణం
విజయ్	అవతార్2(3డీ)-(తెలుగు)